# కేఎల్‌యూలో ఘనంగా పూర్వవిద్యార్థుల రజతోత్సవం




రజతోత్సవంలో పాల్గొన్న 1988-92 బ్యాచ్ విద్యార్థులు

**తాడేపల్లి:** వడ్డేశ్వరంలోని కేఎల్ యూనివర్సిటీలో 1988-92 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వవిద్యార్థుల రజతోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. దేశ విదేశాలలో స్థిరపడిన పూర్వవిద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేఎల్‌యూ ఉపాధ్యక్షుడు కోనేరు రాజాహరీన్ మాట్లాడుతూ విద్యా సంస్థలకు పూర్వ విద్యార్థులు వెన్నెముక వంటివారని కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పోటీకి అనుగుణంగా విద్యార్థులకు విద్య, ఉద్యోగ, పరిశోధనా అంశాలలో పూర్వవిద్యార్థులు సహకరించాలని ఆయన కోరారు. కేఎల్‌యూ పూర్వవిద్యార్థుల రజతోత్సవ కమిటీ కన్వీనర్ సుమన్ మాట్లాడుతూ కేఎల్ యూనివర్సిటీలో గత మూడు దశాబ్దాలుగా జరిగిన వివిధ అభివృద్ధి పనుల గురించి వివరించారు. వేడుకల సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో కేఎల్ యూనివర్సిటీ చాన్సలర్ డాక్టర్ రామమూర్తి, కమిటీ కోకన్వీనర్లు ఎన్‌బీవీ ప్రసాద్, పీవీఆర్‌డీ ప్రసాదరావు, పూర్వవిద్యార్థుల తరపున జయవర్ధనరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం యూనివర్సిటీలోని వివిధ విభాగాలను, ల్యాబ్‌లను సందర్శించారు. కేఎల్‌యూలో మెరిట్‌లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఉద్యోగాల కల్పనకు సహకరిస్తామని హామీ ఇచ్చారు.

**Paper : Andrajyothi**
**Page No : 4**
**Date : 09.07.2017**

# మరుపురానిది విద్యార్థి దశ

## 25 ఏళ్ల తర్వాత కలుసుకున్న కేఎల్‌యూ పూర్వ విద్యార్థులు



కేఎల్ఈఎఫ్ ఉపాధ్యక్షుడు కోనేరు రాజాహరీన్‌తో పూర్వవిద్యార్థుల బృందం

**తాడేపల్లి, న్యూస్‌టుడే:** కోనేరు లక్ష్మయ్య విశ్వవిద్యాలయంలో 25 ఏళ్ల క్రితం కలిసి చదువుకున్న విద్యార్థులు శనివారం విశ్వవిద్యాలయ ఆవరణలో కలుసుకున్నారు. 1988-1992 సంవత్సరంలో ఇంజినీరింగ్ చదివి వివిధ ప్రాంతాలతో స్థిరపడిన వారంతా ఒకే చోట కలుసుకుని తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థి దశలో ఎలా గడిపింది గుర్తు చేసుకుంటూ ఉల్లాసంగా గడిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు కోనేరు రాజాహరీన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రతి ఒక్కరికి విద్యార్థి దశ మరపురానిదని అన్నారు. గత 25 ఏళ్లలో విశ్వవిద్యాలయం సాధించిన విజయాలను వివరించారు. కేఎల్‌యూ కులపతి డాక్టర్ రామ్మూర్తి, పూర్వవిద్యార్థుల రజతోత్సవ కమిటీ కన్వీనర్ సుమన్, ఎన్‌బీవీ ప్రసాద్, పీవీఆర్డీ ప్రసాదరావు పాల్గొన్నారు.

Paper : Eenadu(dist)
Page No : 3
Date : 09-07-2017

# ఘనంగా పూర్వ విద్యార్థుల రజతోత్సవం




**పూర్వ విద్యార్థుల రజతోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, విశ్వవిద్యాలయ సిబ్బంది**

**వడ్డేశ్వరం (తాడేపల్లి రూరల్) :** కేఎల్ యూనివర్సిటీలో 1988–1992 విద్యాసంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల రజతోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. దేశ, విదేశాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కేఎల్ యూనివర్సిటీ ఉపాధ్యక్షులు కోనేరు రాజాహరీన్ మాట్లాడుతూ విద్యాసంస్థలకు పూర్వ విద్యార్థులు వెన్నెముకలాంటి వారని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా కొనసాగుతున్న పోటీకి అనుగుణంగా విద్యార్థులకు విద్య, ఉద్యోగ, పరిశోధనల అంశాలలో పూర్వ విద్యార్థులు సహకరించాలని కోరారు. కేఎల్‌యూ పూర్వ విద్యార్థుల రజతోత్సవ వేడుకల కమిటీ కన్వీనర్ సుమన్ మాట్లాడుతూ కేఎల్ యూనివర్సిటీలో మూడు దశాబ్దాలుగా జరిగిన వివిధ అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కేఎల్ యూనివర్సిటీ చాన్సలర్ డాక్టర్ ఎం.రామ్మూర్తి, కమిటీ కో–కన్వీనర్లు ఎన్.బి.వి.ప్రసాద్, పి.వి.ఆర్.డి.ప్రసాదరావు, పూర్వ విద్యార్థుల తరపున జయవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం యూనివర్సిటీలో వివిధ విభాగాలు, ల్యాబ్‌లను పూర్వ విద్యార్థులు పరిశీలించారు. కేఎల్ యూనివర్సిటీలో మెరిట్‌లో ఉత్తీర్ణత సాధించే విద్యార్థులకు ఉద్యోగాల కల్పనకు సహకరిస్తామని పూర్వ విద్యార్థులు హామీ ఇచ్చారు.

**Paper : Sakshi (Dist)**
**Page No : 4**
**Date : 09-07-2017**